


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**ఆదిలాబాద్**

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 31 మే 2025 పేజీలు 06


ప్రభుత్వ భూముల ఆక్రమణపై

## జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు

**- జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్**

**ముధోల్,30మే,సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ భూముల ఆక్రమణపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్ అన్నారు.ముధోల్ మండలం బోరెగాం గ్రామంలోని సర్వే నంబరు 249లో ఇటీవల కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత భూమి హద్దులను గుర్తించారు.

( మిగితా...2లో )

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

## వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**





నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీవర్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం టేకులపల్లిలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పాటు గొల్లగట్టు, కన్నెపల్లి గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను తహశిల్దార్ శ్రావణ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాలో పారదర్శకంగా వ్యవహరించాలని, జాబితాలో అర్హత గల వారి వివరాలు మాత్రమే ఉండాలని తెలిపారు.

మిగితా...2లో

కొనుగోలు చేసిన ధాన్యాన్ని

## వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి



**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కౌటాల మండలం సాండ్గాం గ్రామంలో ఐ.కె.పి. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న అకాల వర్షాల పరిస్థితిలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లర్లు మిల్లుకు వచ్చిన వాహనాల నుండి ధాన్యాన్ని తక్షణమే దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించే విధంగా సహకరించాలని తెలిపారు.

మిగితా2లో

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

3లో



మంచిర్యాల అంటేనే

## పోరాటాల గడ్డ

**-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**మంచిర్యాల టౌన్,మే 30,సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల జిల్లా అంటేనే పోరాట యోధుల గడ్డ అని, ఉద్యమాలకు అడ్డ అని అన్నారు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.శుక్రవారం కవిత మంచిర్యాల లో పర్యటించారు. శ్రీరాంపూర్‌కు చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త ప్రశాంత్ ఇంటికి వెళ్లి,వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం నస్పూర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జాగృతి కార్యకర్త బబ్బి యాదవ్ వివాహానికి హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఈ మధ్యే అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ పాత్రికేయులు మునీర్ ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులు ను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ మునీర్ మృతి మంచిర్యాలకు తీరని లోటు అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మునీర్ ఎంతో మందిని ఉద్యమ బాటలోకి తెచ్చారన్నారు.సింగరేణి ప్రాంతం లో మునీర్ కి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆపరేషన్ కాగర్ పేరుతో కేంద్రం మరణాహోమం నిలివి వేయాలన్నరు. నక్సల్ మృతదేహాలను కనీసం కుటుంబ సభ్యులుకు ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. పెద్దపెల్లి ఎంపీ వంశీని కాళేశ్వరం సరస్వతి పుష్కరలలో ఆహ్వానం ఇవ్వకుండా అవమానించడం రేవంత్ రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనం అన్నారు. ఈ రెండు పార్టలను నిర్ద్వంద్వంగా వ్యతిరేకించాలని ప్రజలను కోరారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే

## కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు, మందుల విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న అరుణ్ ఏజెన్సీ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణంలోని విత్తనాలు, పురుగుమందుల ప్యాకింగ్, లేబుళ్లు, అమ్మకాల రిజిస్టర్లు, నిల్వల వివరాలు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నకిలీ విత్తనాల కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిషేధించిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని, నిబంధనల్ని అతిక్రమించిన వారి మీద చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అధికారులు రెగ్యులర్‌గా దుకాణాలపై తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకాలపై కఠినంగా చర్యలు తీసుకుని రైతుల ప్రయోజనాలను కాపాడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ తనిఖీలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

టేకులపల్లి గ్రామంలోని నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణపై తగు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సకాలంలో మొక్కలకు నీటిని అందించి జిల్లాలో నాటేందుకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించాలని, మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్లు లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. కన్నెపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు మరింత అందుబాటులో మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం వైద్య



రంగానికి అధిక ప్రాధాన్యత, నిస్తూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి నిబంధనలకు లోబడి ధృవపత్రాలు జారీ చేయాలని తెలిపారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారుల జాబితా, రూపకల్పన సకద్బందీగా చేపట్టాలని, అనర్హుల వివరాలు జాబితాలో ఉండకూడదని తెలిపారు. నూతన రేషన్ కార్డులు, చేర్పులు, మార్పుల కొరకు అందిన రేషన్కార్డుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల వివరాలతో జాబితా తయారు చేయాలని తెలిపారు. మండలంలోని ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**వాంకిడి మే 30,సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ ఒక్కరు పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆరోగ్య విస్తరణ అధికారి పెందుర్ రవిదాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇందాని గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించి పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండ చూసుకోవలని సూచించారు. టబ్లు, టైర్లు. కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తి పెరుగుతుందని అన్నారు. దోమల వల్ల మలేరియా, డెంగి, చికెన్గున్యా వంటి వ్యాదులు సోకుతాయని అన్నారు. అనంతరం వైద్య శిభిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్ మమత, ఏఎన్ఎం కాంత, హెచ్ ఏ భగవాన్ దాస్. పంచాయతీ కార్యదర్శి దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల ఆక్రమణపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి.**

అనంతరం ఆ అక్రమ ఆక్రమణలను తొలగిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ ఘటన నేపథ్యంలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని జిల్లా యంత్రాంగం నియమించింది. ప్రస్తుతం ఆ కమిటీ విచారణ కొనసాగిస్తున్నది. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా నివారించేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతోంది. అయితే ఈ వ్యవహారంలో కొంతమంది వ్యక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య ప్రచారాలు, పుకార్లు వ్యాప్తి చేయడానికి యత్నిస్తున్నట్లు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, "ప్రజలు ఎవరూ అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దు. బోరెగాం గ్రామ ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం పూర్తి అండగా నిలుస్తోంది. ఎక్కడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాము" అని స్పష్టం చేశారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి – జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ధాన్యం తరలింపు, దిగుమతి లలో హమాలీల కొరత



లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పార్ వెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. తేమ శాతం తక్కువగా ఉన్న ధాన్యాన్ని త్వరగా తూకం వేసి రైస్ మిల్లులకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, తహసిల్దార్ ప్రమోద్, ఐ కె పి ఏ పి ఎం ముక్తేశ్వర్, జిల్లా సహకార అధికారి బిక్క, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేయాలి


### - అధిక ఫీజుల ప్రయివేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

### - ప్రభుత్వ విద్యాలయాలను బలోపేతం చేయాలి

### - అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్

**బెల్లంపల్లి, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో విద్యాసంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంపై సమీక్ష నిర్వహించి, అధిక ఫీజులు వసూలు చేసే ప్రయివేటు సంస్థలను సీజ్ చేసే చట్టం తేవాలని అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్ డిమాండ్ చేశారు. అల్లి సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 12 ప్రభుత్వ గురుకుల ఇంటర్ కళాశాలలతో పాటు ఇతర ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిని బలోపేతం చేయాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలన్నారు. గురుకులాలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీల్లో నాణ్యమైన ఆహారం అందించాలని, విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వం 12 ఎస్సీ గురుకుల ఇంటర్ కళాశాలలను మూసివేసే నిర్ణయాన్ని మానుకోవాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులను ఎట్టి పరిస్థితిలో పెంచవద్దని, బి కేటగిరి సీట్లను లక్షల రూపాయలకు అమ్ముకుంటున్న కళాశాలలను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐసా నాయకులు రాజు, అన్నమయ్య, రాకేష్ పాల్గొన్నారు.



## జాతీయ కీటక జనిత సమావేశం ... హాజరైన ప్రోగ్రామ్ ఆఫీసర్ వంశీకృష్ణ

**తలమడుగు మే 30 సూర్య మేజర్ న్యూస్:**

రానున్నది వర్షాకాలం వ్యాధులు సంక్రమించే అవకాశమున్న కాలం వర్షాకాలం దీని ఉద్దేశించి అంతర్ రాష్ట్ర సరిహద్దు మహారాష్ట్రలోని నాగపూర్ లో కీటక జనతా వ్యాధుల నివారణ జాతీయ సమావేశాన్ని సెంట్రల్ ఏజెన్సీ ద్వారా వేక్టర్ అధికారులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదిలాబాద్ జిల్లా నుంచి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ తలమడుగు వైద్య అధికారి హరీష్ ఈ సమావేశానికి హాజరవ్వడం జరిగింది. ప్రోగ్రాం ఆఫీసర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఈ కీటకజనిత వ్యాధులు అనగా డెంగ్యూ మలేరియా ఫైలేరియా ఆయా వ్యాధులు సంక్రమించకుండా కావలసిన జాగ్రత్తలను తీసుకోవాలని మంచి శుద్ధి చేసిన నీళ్లనే ప్రజలు తాగాలని ఇంటిని ఒంటిని ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వర్షాకాలంలో ఈ వ్యాధులు రాకుండా ప్రజలు ముందుగానే ఆలోచించి ఈ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకుంటూ ఉండాలని సూచించారు. మండల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఈ వ్యాధుల పట్ల వర్షాకాలం సంక్రమించే ఇతర వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ఉండాలని సూచించారు. అదేవిధంగా మహారాష్ట్ర నుంచి తెలంగాణకు తెలంగాణ నుంచి మహారాష్ట్రకు వలసగా వెళ్లే ప్రజల నుంచి కూడా ఈ వ్యాధులు వెళ్లే అవకాశం ఉందని వారిని కూడా ఈ జాతీయ కీటక జనతా ఏజెన్సీ వారిని గమనిస్తూ వారిని ముందుగానే అధికారులు వారిపై దృష్టి సారించి ఈ వ్యాధులు సంక్రమించకుండా చూసుకుంటారని తెలపడం జరిగింది.



### దివ్యాంగులకు అవసరమయ్యే పరికరాల కోసం

# దరఖాస్తుల స్వీకరణ

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలోని దివ్యాంగులకు, వయవృద్ధులకు అవసరమయ్యే పరికరాల కోసం శుక్రవారం రోజున స్థానిక రాయి సెంటర్లో జిల్లా సంక్షేమ కార్యాలయం ఆలింకో సంస్థ భాగస్వామ్యంతో



బాధితుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖకు సంబంధించిన జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రవి కుమార్ మాట్లాడుతూ. ఈరోజు తిర్యాణి మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి స్పందన బాగా వచ్చిందని తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ కోసం తమ శాఖ ఎల్లప్పుడు పనిచేస్తుంటుందని తెలిపారు. మండలంలోని దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి ఈరోజు 120 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి దివ్యాంగులకు భయవృద్ధులకు అవసరమయ్యే పరికరాలను నెలరోజుల వ్యవధిలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలింకో సంస్థ సభ్యులు సాయికుమార్, జిల్లా సంక్షేమ కార్యాలయ అధికారులు సాగర్, అనంత్ రావు, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్**

నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారులకు పట్టాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం షెట్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని శివ్వారం, కిష్టాపూర్, వేలాల, పౌనూర్, కుందారం, నర్సింగాపూర్, షెట్పల్లి, బెజ్జాల గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద, గృహ నిర్మాణశాఖ పి.డి. బన్సీలాల్, తహశిల్దార్ వనజారెడ్డి లతో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ మండంలో 588 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా మండలంలోని బెజ్జాలలో 16 మంది, కిష్టాపూర్లో 21 మంది, కుందారంలో 41. మంది, నర్సింగాపూర్లో 15 మంది, పౌనూర్లో 24 మంది, షెట్పల్లిలో 34 మంది, కివ్వారంలో 25 మంది, వేలాలలో 22 మంది మొత్తం 198 మంది లబ్దిదారులకు పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు కావడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్టు చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం విడతల వారిగా కొనసాగుతుందని, అర్హత గల ప్రతి ఒక్కరికి పథకం ఫలాలు అందుతాయని తెలిపారు. 2వ విడతలో సొంత ఇంటి స్థలం కలిగి ఉండి పథకం కొరకు అందిన దరఖాస్తులను కమిటీ ద్వారా పరిశీలించి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేసి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు, పథకం మంజూరైన లబ్దిదారులు వెంటనే నిర్మాణం చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను అవసరం మేరకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగి ఉండి పథకానికి ఎంపిక కాని అభ్యర్థులు పూర్తి వివరాలతో తమ దృష్టికి తీసుకువస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకం ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



## ఏకరూప దుస్తులు నాణ్యంగా తయారు చేయాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,30మే,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే యూనిఫామ్లు (ఏకరూప దుస్తులు) నాణ్యంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఈద్గాం, మంజులాపూర్‌లో ఏర్పాటు చేసిన యూనిఫాం తయారీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుస్తుల కుట్టు నాణ్యతను, తయారీ విధానాన్ని సమీక్షించిన కలెక్టర్... విద్యార్థులకు ఇవ్వబోయే దుస్తులు కచ్చితంగా కొలతలకు తగినట్లుగా ఉండాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు విద్యార్థులకు యూనిఫామ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.దుస్తుల తయారీదారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్. నాణ్యత విషయంలో ఏమాత్రం తేడా ఉండకూడదన్నారు.ఈ పరిశీలనలో డీఆర్‌డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, విద్యాశాఖ అధికారులు లింబాద్రి, ప్రవీణ్, తహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో 25 వేల 280 మంది రైతుల ఖాతాలలో 271 కోట్ల రూపాయల జమ జిల్లా అదనపు కలెక్టర్ సజావత్ మోతిలాల్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 25 వేల 280 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 77 వేల 465 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 271 కోట్ల 53 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 216 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు



తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**కాసిపేట, మే 30, సూర్య మేజర్ న్యూస్**

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడునని మండల తహసిల్దార్ భోజన్న తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



భూ సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం - 2025 ద్వారా రైతు భూ సమస్యలను పరిష్కరించుటకై రెవెన్యూ గ్రామాల వారిగా జూన్ 3 నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడునని తెలిపారు. తహసిల్దార్, నాయబ్ తహశీల్దార్ రెండు టీంలుగా ఏర్పాటు చేసి రైతుల నుండి భూ సమస్యల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. జూన్ నెల 3, 4 వ తేదీలలో పెద్దనపల్లి గ్రామ పంచాయతీలో, 5,6 వ తేదీలలో ముత్యంపల్లి రైతు వేదికలో, 7,9 వ తేదీలలో కాసిపేట గ్రామ పంచాయతీలో, 10,11 వ తేదీలలో కోమటిచేను గ్రామ పంచాయతీలో,12,13 వ తేదీలలో పల్లంగూడ గ్రామ పంచాయతీలో, 14,16 వ తేదీలలో ఎంపీపీఎస్ వరిపేటలో, 17, 18 వ తేదీల్లో కనికలపూర్ రెవెన్యూ గ్రామం వారికి పల్లంగూడ గ్రామ పంచాయతీలో,19 వ తారీఖు ఎంపీపీఎస్ గురువాపూర్, 20 వ తేదీన చింతగూడ రెవెన్యూ గ్రామం వారికి మద్దిమాడ గ్రామ పంచాయతీలో తహసిల్దార్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు, 3 వ తేదీన కొండాపూర్ గ్రామ పంచాయతీలో, 4, 5 వ తేదీలలో కోనూరు గ్రామ పంచాయతీలో, 6, 7 వ తేదీలో ధర్మారావు పేట గ్రామ పంచాయతీలో, 9 వ తేదీన మల్లేపల్లి గ్రామ పంచాయతీలో, 10 వ తేదీన రొట్టెపల్లి గ్రామ పంచాయతీలో, 11 వ తేదీన వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో, 12 వ తేదీన తిరుమల పూర్ గ్రామం వారికి రొట్టెపల్లి గ్రామ పంచాయతీలో, 13 వ తేదీన వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో, 14, 16 వ తేదీలలో సోనాపూర్ గ్రామ పంచాయతీలో, 17వ తేదీన గట్రావు పల్లి గ్రామ పంచాయతీలో, 18 వ తేదీన పెద్దపూర్ గ్రామం వారికి దేవాపూర్ గ్రామ పంచాయతీలో, 19, 20 వ తేదీలలో దేవాపూర్ గ్రామ పంచాయతీలు రెవెన్యూ సదస్సులు నిర్వహించి నాయబ్ తహశీల్దార్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు, రైతులు వారి భూ సమస్యల పరిష్కారం కొరకు సమర్పించు దరఖాస్తుతో పాటు తప్పక భూములకు సంబంధించిన పట్టా పాస్ పుస్తకం కాపీ,ఆధార్ కార్డు, రిజిస్టర్ డాక్యుమెంట్లు లేదా కోర్టు ఉత్తర్వులు గాని జతచేయాలని, రైతులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వైన్ షాపు దొంగ ఆరెస్టు

**నస్పూర్, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర, ఇటీవల జరిగిన ఏ ఎస్ ఆర్ వైన్ షాప్ చోరీ కేసులో, గురువారం సాయంత్రం నస్పూర్ పోలీసులు పట్టుకున్నారు. నస్పూర్ పోలీస్ సిబ్బంది గురువారం సాయంత్రం సి సి సి కార్నర్ దగ్గర వెహికల్ చెక్ చేస్తూ ఉండగా, గోదావరిఖని నుండి మంచిర్యాల వైపు మోటార్ సైకిల్ పై వెళుతున్న ఒక నిందితుడుని పట్టుకున్నారు. పోలీసులు అతని విచారించగా అతని పేరు కట్ట ఆన్సర్ అని, అతని స్నేహితుడు హేమంత్ తో కలిసి ఈనెల 21 అర్ధరాత్రి వైన్ షాపులో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. హేమంత్ పరారీలో ఉన్నాడని అన్నారు. నిందితుడు కట్ట అన్సర్ నుంచి వెయ్యి రూపాయల నగదు, ఒక మోటార్ సైకిల్, దొంగతనం చేయడానికి ఉపయోగించిన రాడ్ స్వాధీనం చేసుకున్నారు. దొంగతనం చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్నందుకు, నస్పూర్ పోలీసులను, డీసీపీ ప్రకాష్, ఏసీపీ అభినందించినారు.

## టెక్నోడాన్స్ అకాడమి విద్యార్థుల ప్రతిభ

**బెల్లంపల్లి, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా మహబుబ్ నగర్ మొనప్ప గుట్ట మునేశ్వర స్వామి ఆడిటోరియంలో 29 గురువారం రోజున ధూమ్ డాన్స్ స్టూడియో వారి అద్వర్యంలో నృత్య పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో హైదరాబాద్ బ్రాంచి టెక్నో డాన్స్ అకాడమికి చెందిన విద్యార్థులు పలు భబహుమతులు గెలుపొందినారు.మహిమ జూనియర్ సోలో విభాగంలో ప్రథమ బహుమతి, ప్రణవ్ అండ్ అనన్య జూనియర్ డూయేట్ విభాగంలో ప్రథమ బహుమతి, జూనియర్ గ్రుప్ విభాగంలో ప్రథమ బహుమతి మరియు మేగా చాంపియాన్ షిప్ నగదు 5వేల రూపాయలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులను మరియు కొరియోగ్రాఫర్ మంతెన శివ ను టెక్నో డాన్స్ అకాడమి గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్, మంచిర్యాల జిల్లా నృత్య కళాసమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్ విద్యార్థులను అభినందించారు.

## ఉద్యోగాలు సమస్యల పై టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుకి వినతి.

**మంచిర్యాల టౌన్, మే 30,సూర్య మేజర్ న్యూస్:**

ఉద్యోగాలు సమస్యల పై టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులకి వివరించిన టీ ఎన్ జీ ఓ మంచిర్యాల నాయకులు. శుక్రవారం అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ ఛైర్మన్,టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జగిత్యాల జిల్లా కోటిలింగాల క్షేత్రాన్ని దర్శించిన సమయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మంచిర్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షకార్యదర్శులు శ్రీహరి, రాంమోహన్. ఇటీవలే మరణించిన లక్సెట్టిపేట టీఎన్జీవో అధ్యక్షులు చంద్రమౌళి కి రావాల్సిన బకాయిలు వీలైనంత త్వరగా ఇప్పించాలని, ఉద్యోగుల చిరకాల డిమాండ్లను పెండింగ్ బిల్లులు,డిఏలు,పీఆర్సీ ల పై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని మంచిర్యాల జిల్లా ఉద్యోగుల పక్షాన కోరారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,మే30, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులుగా పని చేస్తూ పని చేస్తూ ఈ నెల 31వ తేదీ పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో పోటు రవీందర్రెడ్డి దంపతులను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా అధికారులతో శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోటు రవీందర్రెడ్డి విధులలో నిబద్ధతతో సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# జిల్లా పాలనాధికారి కార్యాలయం ముందు ఉపాధి హామీ కూలీల ధర్నా

**కాగజ్నగర్ ,మే 30, సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పాలనాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ



ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కనీస సదుపాయాలు కల్పించాలని, బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని, పని దినాలు, కూలీలు పెంచాలని, జాబ్ కార్డు లేనివారికి జాబ్ కార్డు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్సులు మరియు ఉపాధి హామీ పనిముట్లు, కొత్త గ్రామపంచాయతీలలో ఎఫ్ఏలు ఖాళీలు ఏర్పడిన గ్రామాలలో సీనియర్ మేట్లగా పని చేస్తున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్గా తీసుకోవాలని తదితర డిమాండ్లు చేయడం జరిగింది. ధర్నా చేస్తున్న ఉపాధి కార్మికుల దగ్గరికి డిఆర్డిఒ పిడి దత్తరావు వచ్చి వినపత్రం తీసుకోవడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడ సమస్య ఉన్న మేము వెంటనే పరిష్కరిస్తామని మా కింది స్థాయి అధికారుల పైన ఇప్పటికే మెమోలు జారీ చేశామని నిర్లక్ష్యం చేసే వారి పైన కఠిన చర్యలు కూడా తీసుకుంటామని మీకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం అదనపు కలెక్టర్కి కూడా ఉపాధి కూలీలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదనపు కలెక్టర్ కూడా మీరు అడిగేటి న్యాయమైన డిమాండ్స్ అని మీ డిమాండ్స్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి టికానంద్, కార్తీక్, టిఏజిఎస్




జిల్లాకార్యదర్శి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బక్కన్న, నాయకులు, తిరుపతి, శ్రీకాంత్, ప్రవంతి, ఉపాధి హామీ సీనియర్ మెట్లు,రాజ్ కుమార్,శ్రీరామ్,సందీప్, శంకర్,కార్మికులు.లక్ష్మీ,గంగు బాయి, మోహన్.బద్దజీ. వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నలు కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన



**సారంగాపూర్, మే 30, సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో అధికారులు జొన్నలు కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ జొన్న రైతులు ఆందోళన నిర్వహించారు.15 రోజుల క్రితం మార్కెట్ కు జొన్నలు తీసుకువచ్చామని తడిసిపోయిన జొన్నలు రంగు మారడంతో అధికారులు కొనుగోలు చేయడం లేదని వారు వాపోయారు. ధాన్యం మార్కెట్ యార్డ్ కి తీసుకొచ్చిన సమయంలో నాణ్యతతో తెల్లగానే ఉన్నాయని కొనుగోలు చేయడంలో జాప్యం చేయడంతో వర్షం కురిసి రంగు మారాయని సమయం మించిపోయిందంటూ జొన్నలను కొనుగోలు చేయడం లేదని రైతులు అన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ యార్డు సందర్శించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ రామ్ కిషన్ రెడ్డి వారికి మద్దతుగా నిలిచి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొనుగోలు చేయకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తడిసిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా సకాలంలో కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# సిర్పూర్ పేపర్ మిల్లులో ఎన్నికలు జరిపించాలని వినతి - సి ఐ టి యు

**కాగజ్నగర్, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాద్లోని సంయుక్త కార్మిక శాఖ కమీషనర్ కార్యాలయంలో కమిషనర్ ఆర్ చంద్రశేఖరంను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపాల్ మాట్లాడుతూ కొమరం భీం జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్లోని సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మిక సంఘాల గుర్తింపుకై ఎన్నికల ప్రక్రియ ప్రారంభించినట్లే ప్రారంభించి తర్వాత నిలుపుదల చేశారు. 2024 నవంబర్లో మిల్లులోని అన్ని రిజిస్టర్ కార్మిక సంఘాలకు అదిలాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ లెటర్స్ పంపించారు. నవంబర్ మూడో తారీకు లోపల యూనియన్ల వివరాలు, అన్యువల్ రిటర్న్స్, సబ్మిట్ చేసిన ఎకనాలెడ్జిమెంట్ అందచేయాలని ఆదేశించారు. అన్ని కార్మిక సంఘాలు వివరాలు సబ్మిట్ చేశారు. 7నెలలు గడిచినప్పటికీ అదిలాబాద్ డీసీఎల్ ఆఫీసు నుండి ఎలాంటి స్పందన రాకపోవటంతో మార్చి 20న కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ని కలవటంతో ఆదిలాబాద్ డీసీఎల్ కి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తేది 26 మార్చి 2025న అదిలాబాద్ డీసీఎల్ను ఎన్నికల రిటర్నింగ్



అధికారిగా నియమిస్తూ కార్మిక సంఘాలకు లేఖలు అందాయి. రిటర్నింగ్ అధికారి అన్ని కార్మిక సంఘాలకు ఏప్రిల్ 3: లోపు రికార్డులు అందజేయాలని లేఖలు పంపారు. కార్మిక సంఘాలు రికార్డులు అందించి 2 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు జాయింట్ మీటింగ్ కి పిలిచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించలేదు. కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు యజమాన్యముతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కారం చేసే గుర్తింపు సంఘం లేనందున అనేకమైన కార్మికుల సమస్యలు పెండింగ్లో పడినవి. కార్మికులతో కమిటీగా ఏర్పడి సమస్యలు విన్నవించినా పూర్తి స్థాయిలో వినే పరిస్థితి మేనేజ్మెంట్ కు లేదు. కార్మికులు వారి సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక, ఉద్యోగ భద్రత లేక భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. సిర్పూర్ పేపర్ మిల్లు జెకె యజమాన్యం చెప్పింది మాట, చేసింది శాసనంగా ఉంది, కనీస సౌకర్యమైన క్యాంటీన్ కూడా లేదు. కార్మికులు గతంలో అనుభవించిన సంవత్సర సెలవులలో కూడా కోత విధించారు. కాబట్టి తమరు వెంటనే జోక్యం చేసుకొని గుర్తింపు సంఘం కొరకు సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికలు పక్రియ వేగవంతం వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ పేపర్ బిల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కూశన రాజన్న వైస్ ప్రెసిడెంట్ ముంజం శ్రీనివాస్ సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ కృష్ణమాచారి తదితర కార్మికులు పాల్గొన్నారు.

## తేజపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు వేసి ప్రారంభించిన - ఎంపీడీవో రాజువీర్

**నేరడిగొండ మే 30 సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో రాజు వీర్ ప్రారంభించారు. మండలంలోని తేజపూర్ గ్రామంలో గురువారం ఎంపీడీవో రాజు వీర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ గణేష్, పంచాయతీ సెక్రెటరీ రాజు రెడ్డి, బద్దం పోతారెడ్డి, మౌలానా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ యజమానులు తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉన్నారు.



## కళ్యాణ లక్ష్మి పథకం మహాద్భుతం తులం బంగారం పేరుతో మోసం చేసిన కాంగ్రెస్

**నేరడిగొండ మే 30 సూర్య మేజర్ న్యూస్:** ఇచ్చోడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు 69 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి



పథకం ప్రారంభించి ప్రజలలో మహా అద్భుతంగా స్థిరస్థాయిగా కెసిఆర్ నిలిచిపోయారని అన్నారు. తులం బంగారం ఇస్తారేమో అని అనుకున్నామని ఆశతో అన్నారు. కానీ లబ్ధిదారులకు నిరాశ మిగిలిందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి ఇచ్చోడ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలనీ

### – శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్కి మెమోరాడం

**శ్రీరాంపూర్ మే 31 సూర్య మేజర్ న్యూస్:** సింగరేణిలో పనిచేసే సులబ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ బోన సౌకర్యం కల్పించాలని ఈరోజు సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జిఎం శ్రీనివాస్ కి మెమోరం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐ.కృష్ణ (ఐఎఫ్టియు) భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. సింగరేణిలో



సుమారు 200మంది సులబ్ కార్మికులు ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నారు. వీరికి చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలి అన్నారు. ఈ సులబ్ కాంప్లెక్స్ లను సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తుందని ఒక్కొక్క సులబ్ కాంప్లెక్స్కు నెలకు సుమారుగా 25వేల రూపాయలు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీకి సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందని ప్రతి కాంప్లెక్స్ కు ఒక కాంట్రాక్టు కార్మికుడు 30రోజుల పాటు పనిచేస్తున్నాడని కానీ ఈ కార్మికులకు ఎలాంటి భద్రత లేదని ప్రస్తుతం




సింగరేణి యాజమాన్యం ఇతర కాంట్రాక్టు కార్మికులకు అమలు చేస్తున్నట్టు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ద్వారా సులబ్ కాంప్లెక్స్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కూడా ఎక్స్‌గ్రేషియా సౌకర్యం కల్పించాలని, పెండింగ్లో ఉన్న ఏరియర్స్ ని తక్షణమే చెల్లించాలని, ఈ ఎస్ఐపిఎఫ్ అమలు చేయాలని ఇతర కాంట్రాక్టు కార్మికులకు చెల్లించినట్లుగా 8.23%బోనస్ అమలు చేయాలని, పని భద్రత కల్పించాలని, చాలా సులబ్ కాంప్లెక్స్లు అసౌకర్యంగా ఉన్నాయని వెంటనే వాటిని రిపేర్ చేయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి. బ్రహ్మానందం (ఐఎఫ్టియు) సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సులబ్ డివిజన్ నాయకులు గజ్జి మల్లేష్, రమేష్, మంతెన లక్ష్మయ్య, వెంకటేష్, రాజు, విజయలక్ష్మి, సుగుణ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## వదూరులో ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన

### - హాజరైన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ మే 30 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని వదూర్ గ్రామంలో ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్యే అనిల్ చేతుల మీదుగా ప్రతిష్టాపన కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు భక్తి మార్గంలో నడిస్తే ముక్తి కలుగుతుందని, మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, రవీందర్ రెడ్డి,గాదె శంకర్, పురోహితులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



లబ్దిదారులకు సకాలంలో

## రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,మే30, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో అర్హులైన లబ్దిదారులకు సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన




సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి రేషన్ డీలర్లు, ఈ-పాస్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత అకాల వర్షాల పరిస్థితుల దృష్ట్యా రాబోయే 3 నెలల కాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ సన్న బియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో రేషన్ డీలర్లు తమ చౌకధరల దుకాణాలను సమయానుసారం తెరిచి ఉంచాలని, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాము, ఎం.ఎల్.ఎస్ పాయింట్ నుండి చౌకధరల దుకాణాల వరకు వేరే దాకా ధాన్యం తూకం విలువలో ఎలాంటి తేడాలు ఉండకూదని, నౌకధరల దుకాణాలకు చేరుకున్న ధాన్యం నిల్వలను ఉంచేందుకు సరిపడా స్థలం సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రాష్ట్ర, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తారని, చౌకధరల దుకాణాల డీలర్లు స్టాక్ నిల్వలు, చౌకధరల దుకాణం నంబర్, డీలర్ పేరు, మొబైల్ నంబర్, రేషన్ షాప్ నిర్వహించే సమయం పూర్తి వివరాలతో నోటీస్ బోర్డు ఉండాలని, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, గోనె సంచులు జాగ్రత్తగా నిర్వహించాలని, తూకం యంత్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, ఇతర నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు ఈ - పాస్ మిషన్ పని చేసే విధానాన్ని రేషన్ డీలర్లకు వివరించారు. కేటాయించిన ప్రకారం రేషన్ సన్నబియ్యం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఈ-పాస్ ఇంజనీర్లు, రేషన్లర్లు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ఎన్నికల్లో పోటీ

### - కొక్కిరాల సత్యపాల్ రావు

**కాసిపేట, మే 30, సూర్య మేజర్ న్యూస్**

పార్టీలకు అతీతంగా ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తానని అభ్యర్థి కొక్కిరాల సత్యపాల్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం కాసిపేట మండలంలోని దేవాపూర్



ఓరియంట్ (ఆదానీ) సిమెంట్ కంపెనీ ముందు యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు, స్థానిక ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి సంయుక్తంగా గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి సత్యపాల్ రావు మాట్లాడారు.ఇవి కార్మికులకు సంబంధించి జరిగే ఎన్నికలని, పార్టీలకు ఏం సంబంధం లేదని, కార్మికులు, ఆదివాసీల మద్దతుతోనే పోటీ చేస్తానని, పార్టీలకు ప్రమేయం లేదన్నారు. మొత్తం ఓరియంట్ ఎన్నికల్లో ఐదు యూనియన్లకు అవకాశం ఉండగా ఒక యూనియన్ అభ్యర్థి సతీశ్ రెడ్డి తన యూనియన్ తరుపున సత్యపాల్ రావు కే మద్దతు ప్రకటించారు. దీంతో పాటు ఆదివాసీ సంఘాలు ఆదివాసీల తరుపున సత్యపాల్ రావుకే మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు అచ్యుత్ రావు, కృష్ణరావు, భీమిని మహేందర్, ధర్మరావు, జనార్ధన్, కనక రాజా, రొడ్డ కృష్ణన్న, కేశవరావు, కొమ్మల బాపు, మెరుగు శంకర్, జంగు పటేల్, సత్యనారాయణ, వేముల కృష్ణ, ఎనగందుల వెంకటేశ్, పర్వతి మల్లేశ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్ సేవలు మరువలేనివి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్,31మే,సూర్య మేజర్ న్యూస్ :**

రోడ్లు భవనాల శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వి.అశోక్ కుమార్ సేవలు జిల్లాలో గుర్తుండిపోయేలా ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.శుక్రవారం సాయంత్రం నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ ఒక సహజమైన ఘట్టమని, అయితే వారు అందించిన సేవలు మాత్రం ప్రజల మనసుల్లో నిలిచిపోతాయని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా అభివృద్ధిలో అశోక్ కుమార్ ముఖ్య భూమిక పోషించారని, జిల్లా కొత్త కలెక్టరేట్ భవనం నిర్మాణంలో కీలక పాత్ర పోషించినట్టు గుర్తుచేశారు. అలాగే జిల్లాలో నిర్వహించిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికలు సిద్ధం చేయడం, నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి చేయూతనివ్వడం ప్రశంసనీయమన్నారు. భావి జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, అశోక్ కుమార్తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన సేవల్ని స్మరించుకుంటూ శేష జీవితం ఆరోగ్యంగా సాగాలని కోరారు.కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన పంచాయతీ రాజ్ శాఖ ఈఈ శంకరయ్యను కూడా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, సిపిఓ జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంఘాలు బలపరుస్తున్న విక్రమ్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తాం

### - కార్మిక సంఘాల ఎన్నికల్లో ఆదివాసీల ఆత్మ గౌరవాన్ని నిలబెడతాం - గతంలో గెలిచినవారు ఆదివాసీలను విస్మరించారు- ఎమ్మెల్యే లు గడ్డం వినోద్, వివేక్, వెడ్మ భోజ్జు

**బెల్లంపల్లి, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో త్వరలో జరుగనున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో ఎంపీపీ మాజీ వైస్ ప్రెసిడెంట్ పుస్కూరు విక్రమ్ రావును భారీ మెజారిటీతో



గెలిపిస్తామని ముగ్గురు ఎమ్మెల్యేలు బెల్లంపల్లిలో ప్రకటించారు. శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ లు మాట్లాడారు. ఆదివాసి గిరిజన సంఘాలు ఐక్యంగా విక్రమ్ రావు ను బలపరుస్తున్నందున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు విక్రమ్ రావు ను గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో పోటీకి నిలబెట్టినట్లు వారు స్పష్టం చేశారు. ఇదివరకు ఇక్కడ గుర్తింపు సంఘంగా ఎన్నికైన వారు ఆదివాసీ గిరిజనులను పట్టించుకోలేదని అన్నారు. ఈ ప్రాంతంలో మెజారిటీగా ఆదివాసీ గిరిజనులు నివసిస్తున్నారని, గిరిజనుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు అన్ని గిరిజన సంఘాలు బలపరుస్తున్న విక్రమ్ రావు ను గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షునిగా గెలిపించాల్సిన బాధ్యత కార్మికులపై ఎంతో ఉందన్నారు. ఓరియంట్ సిమెంట్ కంపెనీని, కార్మికుల హక్కులను కాపాడేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే లు స్పష్టం చేశారు. ఇదివరకు పనిచేసిన కార్మిక సంఘాల నాయకులు ఆదివాసీ హక్కులకు విరుద్ధంగా ఎన్నికై వారు ఆదివాసీలను గౌరవించ లేదన్నారు. ఆదివాసీలు గొంతు కోసేదాకా నమ్మకంగా ఉంటారని నమ్మకానికి ,నిజాయితీకి ఆదివాసీలు మారు పేరన్నారు. దేవపూర్ సిమెంట్ కంపెనీ పరిసరాల్లో నివసిస్తున్న పర్ధాన్లు, నాయక్ పోడ్ లు లంబాడీలు, ,ఆదివాసీలు ఈ ఎన్నికల్లో విక్రమ్ రావు ను గెలిపించేందుకు ఐక్యతను చాటాలని ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యతతోనే హక్కులు కాపాడబడతాయని కార్మికుల హక్కులు కాపాడేందుకు ఓరియంట్ సిమెంట్ కంపెనీని కాపాడేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బండి సదానందం యాదవ్, తిరుపతిరెడ్డి, అడజంగు, ఉత్తూరి సత్తయ్య, నామసాని రాజు, నస్పూరి నర్సింగ్,మునిమంద రమేష్, దావ రమేష్ బాబు, కంకటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ దరఖాస్తుల స్వీకరణ

**నస్పూర్, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మండలంలోని కేజీబీవీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోసం అడ్మిషన్లు స్వీకరిస్తున్నారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 30 బైపీసీలో 30 సీట్లు ఉన్నాయని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మౌనిక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపినారు.

## గనిపై మంత్రి జన్మదిన వేడుకలు

**కాసిపేట, మే 30, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మొదటి గనిపై రాష్ట్ర శాసన సభ వ్యవహారాలు,పరిశ్రమ, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఐఎన్టియూసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సెంట్రల్ కమిటీ ఆర్గనైజర్ సెక్రెటరీ బన్న లక్ష్మణ్ దాస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లక్ష్మణ్ దాస్ మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ, శ్రామిక వర్గాల అనేక సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వంలో పరిశ్రమలు తేవడంలో విశేష కృషి చేస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో సోగాల కనకయ్య, రాజ్ కుమార్, దినేష్,శివ, శ్రీకాంత్, శ్రీమాన్, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక

**రెబ్బెన, మే30, సూర్య మేజర్ న్యూస్:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల ఎన్నికలు 30 మే 2025 శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు గోలేటి సి ఈ ఆర్ క్లబ్ నందు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ నర్సింగం అధ్యక్షతన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ నూతన గౌరవ అధ్యక్షులుగా ఆర్ నారాయణ రెడ్డి ,బి జగన్నాథం, వి ప్రతాప్, భీమ్లా నాయక్ లు అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కే భాస్కర్, జనరల్ సెక్రెటరీ ఎస్ తిరుపతి , ట్రెజరర్ శంకర్, జాయింట్ సెక్రెటరీ మారిన వెంకటేశ్వర్లు అలాగే ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఈసీ మెంబర్స్ ,అడ్వైజర్స్ నీ




జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వార్షిక సమావేశ అనంతరం 2025-2029 (నాలుగు సంవత్సరాల గాను)అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టుగా రాష్ట్ర బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ నాయకులు మీడియా సమావేశంలో తెలిపారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి బి శ్యామ్ , జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఈసీ మెంబర్ ఆర్ శ్రీనివాసరెడ్డి , వివిధ జిల్లాలకు సంబంధించిన అసోసియేషన్ మెంబర్స్ పాల్గొనీ జిల్లా నూతన అసోసియేషన్ కార్యవర్గ కమిటీసభ్యులకు అభినందనలు తెలియజేసారు.

## రైతు బీమా అందించి ఆదుకోండి - రాథోడ్ రమేష్

**కాగజ్నగర్, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

రైతు భీమా ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందించి రైతు కుటుంబాలను ఆదుకోవాలి అని జాతీయ మానవ హక్కుల కమిటీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జిల్లా వ్యవసాయ శాఖ ఇంచార్జ్ ఏ డి ఏ మిలింద్



కుమార్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 105 మంది మరణించిన రైతు కుటుంబాలకు 4 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు రైతు భీమా 5,00,000/బి సహాయం ఎల్ఐసి వద్ద పెండింగ్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు కేటాయించి మరణించిన రైతు కుటుంబాలను రైతు బీమా సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండలం వైస్ చైర్మన్ కొండ శశాంక్, మండల జనరల్ సెక్రెటరీ గుర్నులే శంకర్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ స్వల్ప గాయాలు

**సారంగాపూర్,మే 1, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని జామ్ గ్రామ శివారు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలైనట్లు



ఎస్సై సల్ల శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని దుప్యా తండాకు చెందిన రాథోడ్ దినేష్, అతని భార్య లావణ్య ఇద్దరు బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ఎదురుగా వస్తున్న బైక్ ను నడిపిన భూమేష్ అనే వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో ప్రమాదం జరిగిందని ప్రమాదానికి కారణమైన భూమేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సల్ల శ్రీకాంత్ తెలిపారు.

## ఎమ్మెల్యేచే నూతన యూపీ దాబా హెూటల్ ప్రారంభం

**నేరడిగొండ మే 30 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కోటికల గ్రామస్తుడైన సుధాకర్ ఏర్పటుచేసిన యూపీ ధాబాహెూటల్ ను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం నాడు



హెూటల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెూటల్లో వచ్చే ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని అలాగే హెూటల్లో చెడు వ్యసనాలకు చోటు ఇవ్వద్దని అన్నారు వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,రవీందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

**నస్పూర్, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు కందుల ప్రశాంత్ ను, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం పరామర్శించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, ప్రభుత్వం కక్షపూరితంగా బిఆర్ఎస్ కార్యకర్తలపై, అక్రమంగా కేసులు పెడుతూ, వారిని, వారి కుటుంబాన్ని, మానసిక క్షోభ కు గురి చేస్తుందని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన జాగృతి నాయకులను కాపాడుకుంటామని అన్నారు.



# సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవ లోగో ఆవిష్కరణ

**మందమర్రి, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

మందమర్రి ఏరియాలోని సింగరేణి పాఠశాల ఏర్పాటై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండ శ్రీనివాస్ రావు చేతుల మీదుగా స్వర్ణోత్సవాల



లోగోను ఆవిష్కరించారు. సింగరేణి కార్మికుల కుటుంబాలు అభివృద్ధి చెందాలని ముఖ్య ఉద్దేశంతో కోల్బెల్టు ప్రాంత వ్యాప్తంగా సింగరేణి ఉన్నత పాఠశాలలను నిర్వహించి లక్షలాది మంది కార్మికుల బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు ఊపిరి పోసిన సింగరేణి సంస్థ మణిహారాలలో మందమర్రి (కళ్యాణిఖని) సింగరేణి ఉన్నత పాఠశాల ఒకటి 1975వ సంవత్సరంలో 40 వేల మంది విద్యార్థుల దశా దిశను మార్చేందుకు పునాదులతో పురుడు పోసుకుని ప్రారంభమైన కళ్యాణిఖని ఎయిడెడ్ ఉన్నత పాఠశాలగా ఏర్పడి 2025 సంవత్సరానికి 50సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న శుభ సందర్భంగా శుక్రవారం సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం జి దేవేందర్, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండ శ్రీనివాస్రావు చేతుల మీదుగా లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో సంవత్సరానికి 300మంది చొప్పున విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని బయటకు వెళ్తున్నారని, వారంతా నేడు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉన్నత హెూదాల్లో పనిచేస్తున్నారని వివరించారు. విద్యార్థుల భవితకు బాటలు వేస్తే 45వేల పైచిలుకు విద్యార్థులను దేశ విదేశాలలో ఉన్నత స్థాయిలో నిలిపి, వ్యాపార విస్తరణలో వందలాది మందికి ఉపాధి మార్గాలు చూపేలా మార్గాన్ని చూపిన సింగరేణి ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధం కావడం గర్వకారణం అని అన్నారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలల్లో కూడా లేని సకల సౌకర్యాలు సింగరేణి పాఠశాలు కల్పిస్తున్నాయని, ఉచిత పుస్తకాలు ఉచిత



యూనిఫామ్స్, సైన్సు, కంప్యూటర్ ల్యాబ్ లతోపాటు పది ఎకరాల విస్తీర్ణంలో ఆహ్లాదకర వాతావరణంలో తరగతులు నిర్వహిస్తున్నారని చెప్పారు. క్రీడారంగం, సైన్ స్పేర్, జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలకు ఆసక్తి చూపించే విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ అనేక బహుమతులు సాధించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్ శ్యాంసుందర్, సింగరేణి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం ఉపాధ్యాయులు, ప్రస్తుత పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జూన్ 1వ తేదీన జరుగు సిపిఐ పట్టణ మూడో మహాసభలను జయప్రదం చేయండి - సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్

**రామకృష్ణాపూర్, మే30, సూర్య మేజర్ న్యూస్:**

రామకృష్ణపూర్ సిపిఐ పార్టీ కోనసాగుతుంది అని జూన్ - 1 వ జరిగే పట్టణ మహాసభలో పట్టణ కమిటీ నీ ఎన్నుకోవడం జరుగుతుంది అని అన్నారు, ఆ ఉదయం 10 గంటలకు సూపర్ బజర్ ఠాగూర్ స్టేడియమ్ నుండి సీవి రామన్ స్కూల్ వరకు మహా ప్రదర్శనలో ప్రజా సంఘాల నాయకులు, సానుభూతిపరు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించినటువంటి కమ్యూనిస్టు పార్టీ నాటినుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి అనేక హక్కులు సాధించినది అన్నారు, జూన్ ఒకటవ తేదీన సిపిఐపట్టణ మహాసభలను నిర్వహించుకోవడం జరుగుతోంది ఈ యొక్క మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పాల్గొనడం జరుగుతుంది. అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు మిట్టపల్లి పౌలు, పెర్క సంపత్, పెండ్యాల కమలమ్మ, గాజుల మణెమ్మ, మరపెల్లి రవి, కుక్క దేవానంద్, గోడిసెల గురవయ్య, ఎగుడ మొండి, మాదాస్ శంకర్, ఎండి షేకీర్ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయులు సాంకేతిక విద్యతో ముందుకు సాగాలి

**నిర్మల్, మే 30, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ లో భాగంగా గురువారం ఎస్ సి ఇ ఆర్ టి రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ బోచ్కర్ ఓం ప్రకాశ్ సందర్శించారు. ఈయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధిని సాధించి ఉత్తమ బోధనతో ఉపాధ్యాయులు మారుతున్న బోధనా పద్ధతులను ఆకలింపు చేసుకుని సాంకేతిక విద్యతో ముందుకు సాగాలి అన్నారు. తెలుగు పద్యం విద్యార్థుల ఏకాగ్రతకు సృజనాత్మకతకు దోహదపడుతుందని అవధాన విద్య తెలుగు భాషకే వన్నె తెచ్చిందన్నారు. 1000 సంవత్సరాలు అనేక ప్రక్రియలు పద్యం నిలిచిందని చెప్పారు. పద్యంలో కావ్యాలు శతకాలు కంద కావ్యాలు రామాయణ భారత భాగవతాలు వచ్చాయని గుర్తు చేశారు. నాటిప్రాచీకవులు పద్యమే ప్రాణంగా భావించారన్నారు బాషోపాధ్యాయులు పద్యాలు తాము నేర్చుకుంటూ విద్యార్థులకు నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ నర్సయ్య, కోర్సు డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, డిఆర్పీలు కొండూరు పోతన్న, చిన్నన్న, సాయన్న, గంగాధర్, ఉపాధ్యాయులు కడారి దశరథ్, నర్సింగ్ రావు, లక్ష్మణ్ ,శ్రీదేవి,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కల్లు దుకాణంలో మైనర్ పిల్లలకు కల్లు అమ్ముతున్నారని పిర్యాదుతో దుకాణంనీ సీజ్ చేసిన నిర్మల్ ఎక్సైజ్, పట్టణ పోలీసులు

**నిర్మల్ మే 30, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల ఎక్స్ రోడ్ వద్దగల కల్లు దుకాణం లో చిన్న పిల్లలకు కల్లు అమ్ముతున్నారని పిర్యాదుతో జిల్లాలోని ఎక్సైజ్, నిర్మల్ టౌన్ పోలీసులు కలసి అట్టి దుకాణం తనిఖీ చేయగా అక్కడ మైనర్లకు అమ్ముతున్నట్లు పిర్యాదులు రావటం , అక్కడ అమ్ముతున్న వ్యక్తి ఒప్పుకోవటం తో ఎక్సైజ్ పోలీసులు నిర్మల్ పట్టణ పోలీసుల సహాయంతోఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారం అట్టి షాపును లాక్ చేయించటం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా కల్లు షాపులలో గాని, వైన్ షాపు లలో చిన్న పిల్లలకు మందు అమ్ముతున్నట్లు తెలిసిన యెడల చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని పోలీస్ ఉన్నతాదికారులు తెలియజేసారు. ఎక్కడైనా మైనర్ లకు మత్తు పదార్థాలు కానీ, కల్లు కానీ, వైన్ షాపులో మందు బాటిళ్లు అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే 8712659599 కి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలియజేసారు.